YOUNG INTELLECTUAL
ESTABLISHED AUGUST - 2024
BILINGUAL (TELUGU AND ENGLISH)- QUARTERLY - MULTIDISCIPLINARY - OPEN ACCESS - E - JOURNAL FOR DEGREE COLLEGE STUDENTS AND FACULTY
Published by : D. Yeswanth Reddy, c/o. Tirupathi Reddy, 16-183/1, Ramakrishna Colony, Mylavaram, NTR District, Andhra Pradesh. Pin : 521230, mail ID : yeswanth.devarapalli@gmail.com



# పదము వర్ణము  వాక్య నిర్మాణ లక్షణాలు



**Y.కావ్య** II బిఏ (Eco)
Dr.L H R GDC Mylavaram
7093374191
Krishnayadavalli8@gmail.com

## 1.0.ఉపోద్ఘాతం:

వర్ణం, పదం, వాక్యం, అనేది  భాష నిర్మాణంలోని ముఖ్య  అంశాలు. వీటి గురించి తెలుసుకోవడం వల్ల భాషను మరింతగా అర్థం చేసుకోవచ్చు. ఆదిమ మనవుడు  దైనందిన కార్యక్రమాలను సైగలతోనే సాగించాడు. ఆదిమ  మానవుని  మేధస్సు క్రమేపి వికసించింది. ప్రకృతిలో పదార్థాల అవగాహనతో, సమిష్టి కృషితో, ఆనందంతో కుడిన జీవితం ప్రారంభించాడు. సహజ పరిణమ క్రమంలో భాష అభివృద్ధి చెందింది. పదం అంటే ఒక ప్రత్యేకమైన అర్థము కలిగిన అక్షరాల కూర్పు. పదం భాష యొక్క ఒక ప్రాథమిక అంశం. ఇది ఒక ప్రత్యేక  అర్థాని కలిగి వుంటుంది, దానిని స్వయంగా ఉపయోగించవచ్చు. వర్ణం అనే పధానికి సంస్కృతంలో అనేక అర్థాలు ఉన్నాయి. వాక్యం అంటే వక్త చేసిన అర్థవంతమైన శబ్ద సముదాయం. వాక్యంలో యోగ్యత, ఆకాంశ, ఆసక్తి అనే మూడు అంశాలు ఉంటాయి.

## 2.0.కీలక పదాలు :

మేధస్సు, సంస్కృతం, అర్థయుక్తమైన, సముదాయం, వక్తము, అభివృద్ధి, ప్రత్యేకమయిన, సమిష్టి కృషి, దైనందిన.

## 3.0. 'పదం' వివరణ:

పదం అనేది భాష యొక్క ప్రాథమిక అశం, దీనిని స్వయంగా ఉపయోగించవచ్చు. పదం యొక్క కొన్ని నిర్దిష్ట నిర్వచనాలు, వివిద హోదాలను తెలియజేయడానికి ఉపయోగపడతాయి.

## 4.0. పదాలలో రకాలు:

తెలుగు భాషలో పదాలు నాలుగు రకాలు :

**1.తత్సమము:**

తెలుగు ప్రత్యాయములతో కుడి వ్యవహరింప బడినచో దానిని  తత్సమము  అంటారు.

**2. తద్భవము:**

సంస్కృత,ప్రాకృత పదముల నుండి కొద్ది మార్పులతో ఏర్పడిన పదములను **తద్భవము అంటారు.** వీటినే వికృతి అని కూడా అంటారు.

**3.దేశ్యము:**

తత్సమము, తద్భవములు కాక, తెలుగు దేశమున వాడుకలో ఉన్న పదములను దేశ్యములు అంటారు.

**4.అన్యదేశ్యము:**

ఇతర భాషలకు చెందియుండి తెలుగులో వాడబడుతున్న పదములను అన్యదేశ్యములు అంటారు.

## 5.0. వర్ణం వివరణ:

వర్ణం అనేది సంస్కృత పదం, దీని అర్ధం రంగు లేదా ఆకారం లేదా నాశనం కానిది అని అర్థం. వర్ణం ద్వారా ప్రజలను వర్గీకరించే పురాతన ఆచారం భారతదేశంలో కుల వ్యవస్తకు దారితీసింది. వర్ణం అనే పదానికి సంస్కృతంలో అనేక అర్థాలు ఉన్నాయి.**రంగు**: తెలుపు, నలుపు ,ఎరుపు మొదలైనవి.
రంగును సూచించే పదాన్ని వర్ణం అంటారు.

మానవుడు భాష మాట్లాడేటప్పుడు వచ్చే శబ్దన్ని ధ్వని అంటారు. వీనిలో ప్రదానమైన ధ్వనులను వర్ణం అంటారు. 'అ' అనేది ఒక ధ్వని, అది పదనమైన ధ్వని. కనుక వర్ణం అవుతుంది. భాషలో ఉన్న వర్ణాలన్నీ ధ్వనులే, కానీ ధ్వనులన్నీ వర్ణంలు కావు.

## 6.0. వాక్యం వివరణ:

విషయం అర్దవంతముగా, సంపూర్ణంగా, స్పష్టముగ భావప్రకటనా కలిగించే పదముల సుముదాయమును 'వాక్యం' అంటారు. వాక్యంలో ముడు ప్రధాన భాగాలు ఉంటాయి. "యోగ్యత, ఆకాంక్ష, ఆసక్తి". ప్రాచీనులు యోగ్యత అనగా "పదాల అర్థాలకు పరస్పర సంబంధంలో ఎలాంటి భాధ కలగపోవడాన్ని యోగ్యత "1 అంటారు. ఆకాంక్ష అనగా నిలుపుదల లేకుండా వెంటవెంటనే వచ్చు పదము అని అర్థం. ఆసక్తి అనునది వాక్యమందలి పదములను సన్నిహిత్యముగ ఉచ్చరించినపుడు గాని అర్థం బోధపడదు.

## 7.0. వాక్యం రకాలు:

**1. సంపుర్ణ వాక్యం:**

సమాపక క్రియాతో **పూర్తిఅగునట్టి** వాక్యమును సంపూర్ణ వాక్యం లేదా సామాన్య వాక్యము అంటారు.

YOUNG INTELLECTUAL
ESTABLISHED AUGUST - 2024
BILINGUAL (TELUGU AND ENGLISH)- QUARTERLY - MULTIDISCIPLINARY -
OPEN ACCESS - E - JOURNAL FOR DEGREE COLLEGE STUDENTS AND FACULTY
Published by : D. Yeswanth Reddy, c/o. Tirupathi Reddy, 16-183/1, Ramakrishna Colony,
Mylavaram, NTR District, Andhra Pradesh. Pin : 521230, mail ID : yeswanth.devarapalli@gmail.com

**2.అసంపూర్ణవాక్యం:**

అసమాపక క్రియాతో వాడిన వాక్యంమును అసంపూర్ణ వాక్యంము అంటారు.

**3.సంయుక్త వాక్యం:**

వాక్యంలో “కర్త, కర్మ, క్రియలతో కూడిన ఒకటి వాక్యం ఒకటి కన్నా ఎక్కువ ఉండి, అవి లేదా, కావున, కాబట్టి, వంటి సముచ్చేయం నింపబడితే ఆ వాక్యన్ని సంయుక్త వాక్యం అంటారు.

**4.అవాంతర వాక్యము:**

ఒక సంపూర్ణము కానీ వాక్యమును, ప్రసంగమున మధ్యలో వచ్చేటి వాక్యమును అవాంతర వాక్యము అంటారు.

**5.సంశ్లిష్ట వాక్యం:**

సంపూర్ణ వాక్యములను, అవాంతర వాక్యములను కలిగిఉండి పూర్తి అర్ధమునిచ్చు వాక్యమును సంశ్లిష్ట వాక్యం అంటారు.

## 8.0. ముగింపు:

తెలుగు భాషలో పదానికి ఎంతో గుర్తింపు ఉంది. ఈ పదల వాడుక వల్ల మనకు భాష చరిత్ర తెలుస్తుంది. పదాల కలయికతో ఎన్నో విషయాలు గురించి తెలుసుకోవాలి. భాష మీద ప్రభావం చూపే పరాయి భాషల అధ్యయనం ఎంతో అవసరం.

## 9.0.పాద సూచికలు:

**1. సృజనాత్మక రచన, డా. పై మల్లిఖార్జున రావు, మారుతి పబ్లికేషన్స్, గుంటూరు, పుట సంఖ్య- 28**

## 10.0. ఆధార గ్రంధాలు:

**1. సృజనాత్మక రచన, డా. పై మల్లిఖార్జున రావు, మారుతి పబ్లికేషన్స్, 2000, గుంటూరు**

2. తెలుగు వికీపీడియా